ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 12.11.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సాయంత్రం న్యూఢిల్లీలో భారత్ వ్యవసాయ సదస్సు 2026ను ఉద్దేశించి ప్రసగింస్తారు.

2. ఈరోజు నుండి రెండు రోజుల పాటు ఢిల్లీలో జరిగే జాతీయ గిరిజన సాహిత్య ఉత్సవాన్ని కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువల్ ఓరమ్ ప్రారంభిస్తారు.

3. విదేశీ పర్యాటకుల రాకను పెంచేలా, వైద్య పర్యాటకాన్ని ప్రోత్సహించేలా, వీసా విధానాన్ని సరళీకృతం చేసేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని హోం మంత్రిత్వ శాఖ తెలిపింది.

4. పురుషుల అండర్-19 ఆసియా కప్ క్రికెట్ లో భాగంగా భారత్, ఆఫ్ఘనిస్తాన్ జట్ల మధ్య రెండో సెమీఫైనల్ మ్యాచ్ ఒమన్ లో జరుగుతుంది.

PM - AGRICULTURE CONFERENCE

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ సాయంత్రం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో భారత్ వ్యవసాయ సదస్సు 2026ను ఉద్దేశించి ప్రసగింస్తారు. దేశ వ్యాప్తంగా ఉన్న సుమారు 2 వేల మంది రైతులు, పారిశ్రామిక ప్రముఖులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు ఈ రెండు రోజుల కార్యక్రమంలో పాల్గొంటున్నారు. దాదాపు 20 మంది ప్రగతిశీల రైతులు, పద్మశ్రీ పురస్కార గ్రహీతలు తమ ఆవిష్కరణలు, విజయగాథలను పంచుకోనున్నారు. రైతుల ఆదాయాన్ని పెంచడం,

ఖచ్చితమైన వ్యవసాయం, కృత్రిమ మేధస్సు ఆధారిత వనరుల నిర్వహణ, వాతావరణాన్ని తట్టుకునే పంటల అభివృద్ధి, భారతదేశ వ్యవసాయ ఎగుమతులను విస్తరించడం వంటి అంశాలపై ఈ సదస్సులో చర్చిస్తారు.

NSD

PM-KARNATAKA GUJARAT

ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపటి నుండి రెండు రోజుల పాటు కర్ణాటక, గుజరాత్‌లలో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా రేపు ఉదయం ఎస్-వ్యాస సంస్థ ప్రధాన కార్యాలయమైన ప్రశాంతి కుటీరం స్వర్ణోత్సవాల్లో పాల్గొంటారు. అనంతరం తావరకెరె నుండి ఐఐఎం బెంగళూరు మెట్రో స్టేషన్ వరకు మెట్రో రైలులో ప్రయాణించనున్నారు. బెంగళూరులో 15 వేల 600 కోట్ల రూపాయలకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి, జాతికి అంకితం చేస్తారు. తరువాత మైసూర్ లో భారత్ వన్‌లో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 'కాస్మోస్-మైసూర్ ప్లానిటోరియం'ను ప్రారంభిస్తారు. శనివారం గుజరాత్‌లోని బనాస్‌కంటాలో పర్యటించనున్న ప్రధానమంత్రి, ప్రసిద్ధ శక్తి పీఠాలలో ఒకటైన అంబికా ఆలయంలో ప్రత్యేక పూజలు, దర్శనం చేసుకుంటారు. ఈ పర్యటనలో పలు అభివృద్ధి కార్యక్రమాలో పాల్గొంటారు.

NSD

SHAH RAJNATH - MADAN MOHAN MALAVIYA

కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భారతదేశ ప్రసిద్ధ విద్యావేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు భారతరత్న మహాత్మ పండిట్ మదన్ మోహన్ మాలవీయ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం స్థాపన ద్వారా భారతీయ విలువలు, ఆధునిక విద్య కలిసి ప్రయాణించేలా మాలవీయ ఒక గొప్ప సంప్రదాయానికి శ్రీకారం చుట్టారని అమిత్ షా సామాజిక మాధ్య వేదికగా కొనియాడారు. రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ... విద్యను దేశాభ్యున్నతికి ఒక శక్తివంతమైన సాధనంగా పండిట్

మదన్ మోహన్ మాలవీయ భావించారని గుర్తు చేశారు. భారతీయ సాంస్కృతిక విలువలను, ఆధునిక విజ్ఞాన శాస్త్రాన్ని సమన్వయం చేయడంలో ఎంతో కృషి చేశారని ప్రశంసించారు.

NSD

CABINET

న్యూఢిల్లీలోని నార్త్, సౌత్ బ్లాక్ కాంప్లెక్స్ లో యుగే యుగీన్ భారత్ మ్యూజియం అభివృద్ధికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ మ్యూజియంలో అత్యాధునిక సాంకేతికతలు, సందర్శకులను ఆకర్షించే అంశాలు ఉంటాయని మంత్రి వెల్లడించారు.

S/B - ASHWINI VAUSHNAW

భాస్వరం, పొటాషియం ఎరువులకు సంబంధించి 2026-27 రబీ సీజన్‌కు గాను పోషకాధారిత సబ్సిడీ రేట్లను కేంద్ర కేబినెట్ ఆమోదించిందని, ప్రధానమంత్రి ముద్ర యోజన కింద సూక్ష్మ పరిశ్రమల క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ కొనసాగింపునకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. అలాగే మహిళలు, ఎస్సీ, ఎస్టీ వర్గాలలో పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే స్టాండ్-అప్ ఇండియా పథకం గడువును మార్చి 31, 2031 వరకు పొడిగించారు. దీని ద్వారా మరో 2.5 లక్షల మందికి ఆర్థిక సహాయం అందించనున్నారు. అంతేకాకుండా, నోయిడా మెట్రో రైలు ప్రాజెక్ట్‌లో భాగంగా సెక్టార్-51 నుండి గ్రేటర్ నోయిడా సెక్టార్-04 వరకు సుమారు 8.5 కిలో మీటర్ల మేర అక్వా లైన్ మెట్రో కారిడార్ పొడిగింపునకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు

NSD

TRIBAL LIT FEST

ఢిల్లీలో ఈరోజు నుండి రెండు రోజుల పాటు జరిగే జాతీయ గిరిజన సాహిత్య ఉత్సవాన్ని కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువాల్ ఓరమ్ ప్రారంభిస్తారు. గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఇండియా హ్యాబిటాట్ సెంటర్‌లో ఈ ఉత్సవం జరుగుతుంది. జాతీయ గిరిజన గౌరవ దినోత్సవం 2026 వేడుకల్లో భాగంగా ఈ సాహిత్య ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

భారతదేశంలోని సుసంపన్నమైన, వైవిధ్యమైన గిరిజన సాహిత్య సంప్రదాయాలను ప్రోత్సహించడానికి, స్వదేశీ భాషలను, మౌఖిక గాథలను వెలుగులోకి తీసుకురావడానికి వేదికగా నిలుస్తుందని, గిరిజన రచయితలు, కవులు, జ్ఞాన సంపన్నుల సేవలను ఈ వేదిక ద్వారా గౌరవిస్తారని ఆ శాఖ పేర్కొంది. వికసిత్ భారత్ 2047 నరేంద్రమోదీ కల సాకారం కావడంలో గిరిజన సముదాయాల సహకారం ఎంతో కీలకమని, దేశ వ్యాప్తంగా ఉన్న గిరిజన రచయితలు, పరిశోధకులు, భాషావేత్తలు ఈ ఉత్సవంలో పాల్గొని గిరిజన సాహిత్య వారసత్వాన్ని ఘనంగా చాటనున్నారని ఆ శాఖ తెలిపింది.

NSD

ప్రజా ప్రసార దినోత్సవం

ఈరోజు దేశంలో ప్రజా ప్రసార దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. జాతిపిత మహాత్మా గాంధీ ఆకాశవాణి ద్వారా చేసిన చారిత్రాత్మక ప్రసంగానికి గుర్తుగా ప్రతి సంవత్సరం ఈరోజును పాటిస్తారు. ప్రసార రంగ చరిత్రలో ఇది ఒక ముఖ్యమైన రోజు. 1947లో ఇదే రోజున మహాత్మా గాంధీ న్యూఢిల్లీలోని బ్రాడ్‌కాస్టింగ్ హౌస్‌ను తన మొదటి, ఏకైక సందర్శన చేశారు. దేశ విభజన సమయంలో నిరాశ్రయులై కురుక్షేత్రంలో నివసిస్తున్న దుఃఖితులైన ప్రజలను ఉద్దేశించి మహాత్మా గాంధీ ప్రత్యేక ప్రసారం ద్వారా ప్రసంగించారు. 2000వ సంవత్సరంలో, అప్పటి కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి సుష్మా స్వరాజ్, ఇకపై ప్రతి సంవత్సరం నవంబర్ 12వ తేదీని ప్రజా ప్రసార దినోత్సవంగా పాటించాలని ప్రకటించారు.

NSD

VISA CUTS

వీసా విధానాన్ని మరింత సరళీకృతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా, ప్రధాన వీసా కేటగిరీలను 13 నుండి 9కి, ఉప-కేటగిరీలను 49 నుండి 23కి తగ్గించింది. విదేశీ పర్యాటకుల రాకను పెంచడం, వైద్య పర్యాటకాన్ని ప్రోత్సహించడం, విదేశీ విద్యార్థుల రాకపోకలను సులభతరం చేయడమే ప్రధాన ఉద్దేశమని కేంద్ర హోంశాఖ వెల్లడించింది. గతేడాది అక్టోబర్‌లో ఇదే తరహాలో ప్రధాన వీసా కేటగిరీలను 22 నుండి 13కి, సబ్-

కేటగిరీలను 63 నుండి 49కి తగ్గించిన విషయం తెలిసిందే. తాజా సవరణలతో అన్ని వీసా కేటగిరీలు, ఉప-కేటగిరీలకు సంబంధించిన దరఖాస్తు ఫారాలు, కాలమ్‌ల సంఖ్యను 65 నుండి 70 శాతం వరకు తగ్గించారు. ఈ మార్పులన్నింటినీ విజయవంతంగా అమలు చేయడానికి ఐటీ వ్యవస్థలను అప్‌డేట్ చేస్తున్నామని, ఈ ఏడాది చివరి నాటికి కొత్త నిబంధనల ప్రకారం వీసాలు జారీ చేస్తామని హోంశాఖ స్పష్టం చేసింది.

NSD

SUNITA WILLIAMS

భారతీయ-అమెరికన్ వ్యోమగామి, రిటైర్డ్ నేవీ కెప్టెన్ సునీతా విలియమ్స్ న్యూయార్క్ నగరంలో జరిగిన 107వ వార్షిక వెటరన్స్ డే పరేడ్ లో గ్రాండ్ మార్షల్‌గా సత్కరించబడ్డారు. నిన్న మన్‌హాటన్‌లోని ఫిఫ్త్ అవెన్యూలో సుమారు 20,000 మంది పాల్గొన్న ఈ కవాతుకు సునీత నాయకత్వం వహించారు. ఈ గౌరవం ఎంతో అద్భుతమైనదని, తన నేవీ సర్వీసే తనను తీర్చిదిద్ది భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధం చేసిందని పేర్కొన్నారు. సునీతా విలియమ్స్ తన కెరీర్‌లో మూడు అంతరిక్ష యాత్రలను పూర్తి చేశారు. అంతరిక్షంలో మొత్తం 608 రోజులు గడిపిన ఆమె, 9 స్పేస్‌వాక్‌ల ద్వారా 62 గంటల పాటు నడిచి మహిళా వ్యోమగాములలో రికార్డు సృష్టించారు. 2024లో బోయింగ్ స్టార్‌లైనర్ నౌకలో అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన ఎనిమిది రోజుల యాత్ర, సాంకేతిక లోపాల కారణంగా తొమ్మిది నెలలకు పైగా పొడిగించబడినప్పుడు ఆమె అంతర్జాతీయంగా పెద్ద ఎత్తున వార్తల్లో నిలిచారు. ఆ తర్వాత ఆమె, సహచర వ్యోమగామి బుచ్ విల్మోర్‌తో కలిసి స్పేస్‌ఎక్స్ క్రూ-9 మిషన్ ద్వారా సురక్షితంగా భూమికి తిరిగి చేరుకున్నారు.

NSD

J&K-SPOs

జమ్మూ-కశ్మీర్‌లోని కిష్టవార్ జిల్లా దచ్చన్ లో ఇద్దరు స్పెషల్ పోలీస్ ఆఫీసర్లు అదృశ్యమయ్యారు. దీంతో భద్రతా బలగాలు వారి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టాయి. అదృశ్యమైన సిబ్బందిని బాబి చంద్, రశ్పాల్ కుమార్ గా గుర్తించారు. వీరు దచ్చన్‌లోని కియార్ గ్రామంలో ప్రత్యేక ఆపరేషన్స్ గ్రూప్‌లో విధులు నిర్వహిస్తున్నారు. కియార్ క్యాంపు నుంచి ధర్నా-మర్వా ప్రాంతంలోని ఆర్మీ పోస్టుకు వెళ్తున్న సమయంలో అదృశ్యమయ్యారు. వీరి

మొబైల్ ఫోన్లు మొదట అందుబాటులో ఉన్నప్పటికీ, ఆ తర్వాత స్విచ్ ఆఫ్ కావడంతో ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో పోలీసులు, ఆర్మీ రాష్ట్రీయ రైఫిల్స్ సంయుక్తంగా ఈ గాలింపు చర్యలను చేపట్టాయి.

NSD

IMD EVE - WEATHER

ఈరోజు అండమాన్ నికోబార్ దీవులు, జమ్మూ-కశ్మీర్, లడఖ్, ముజఫరాబాద్‌లలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. అలాగే కేరళ, మాహె, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాలలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. జమ్మూ-కశ్మీర్, లడఖ్, ముజఫరాబాద్‌లలో రానున్న రెండు రోజులు కూడా ఇదే వాతావరణం కొనసాగనుందని, ఆదివారం వరకు అండమాన్ సముద్రంలోకి, ఆగ్నేయ బంగాళాఖాతంలోకి మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని ఐఎండీ హెచ్చరించింది.

NSD

DAY UNDER-19 ASIA CUP CRICKET

ఒమన్ వేదికగా పురుషుల అండర్-19 ఆసియా కప్ క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా భారత్, ఆఫ్ఘనిస్తాన్ జట్ల మధ్య రెండో సెమీఫైనల్ మ్యాచ్ ప్రారంభమైంది. టాస్ గెలిచి ఆఫ్ఘనిస్తాన్ జట్టు ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది.

మరోవైపు, పాకిస్థాన్, బంగ్లాదేశ్ జట్ల మధ్య తొలి సెమీఫైనల్ మ్యాచ్ కూడా ప్రారంభమైంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన బంగ్లాదేశ్ జట్టు ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది.

NSD

SHUKLA MP-I 12.11.2026

PM - AGRICULTURE CONFERENCE

Prime Minister Narendra Modi will address Bharat Agriculture Conference 2026 at Bharat Mandapam in New Delhi this evening. Around 2,000 farmers from across India, alongside policymakers, diplomats, industry leaders, and agricultural scientists are attending the 2-day event. Approximately 20 progressive farmers and Padma Shri recipients are

scheduled to share their innovation and resilience stories. Discussions center on increasing farmer incomes, adopting precision farming and artificial intelligence-led resource management, developing climate-resilient crops, and expanding India's agricultural exports.

BJP/NET/0654

SHUKLA MP-II 12.11.2026
SUNITA WILLIAMS

Indian American astronaut and retired Navy Captain Sunita Williams was honoured as Grand Marshal of New York's 107th annual Veterans Day Parade, leading about 20,000 participants along Manhattan's Fifth Avenue yesterday. She called the honour incredible, saying her Navy service shaped her and prepared her for future challenges. Williams completed three space missions, spending 608 days in space and setting a record for women with nine spacewalks totalling 62 hours. She made headlines in 2024 when an eight-day mission to the International Space Station aboard Boeing's Starliner extended to nine months because of technical problems. She and fellow astronaut Butch Wilmore eventually returned to Earth aboard a SpaceX Crew-9 mission.

NANDINI/IANS/0800 HRS

SHUKLA MP-I 12.11.2026

CABINET

Union Cabinet has approved the development of Yuge Yugeen Bharat Museum in the North and South Block complex in New Delhi. Briefing media after the Union Cabinet meeting, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said, the museum will integrate contemporary museum practices, immersive technologies and visitor-centric interpretation.

(S/B - ASHWINI VAUSHNAW)

The Cabinet has also approved the Nutrient Based Subsidy rates for RABI Season, 2026-27 on Phosphatic and Potassic fertilizers. The tentative budgetary requirement for Rabi 2026-27 will be approximately 62 thousand 370 crore rupees. This is nearly 24 thousand 417 crore more than the budgetary requirement for Rabi 2025-26 season. Mr Vaishnaw said the

subsidy will ensure smooth availability of these fertilizers to the farmers at affordable prices.

Mr. Vaishnaw said, the Cabinet has approved the continuation of Credit Guarantee Fund for Micro Units under Pradhan Mantri Mudra Yojana for a period of five years upto 31st of March 2031. He said that the outlay of five thousand crore rupees is approved for guarantee and it is expected to support mudra loans worth 12.60 lakh crore rupees.

The Cabinet has also given nod to the continuation of Stand-Up India Scheme for a period of five years upto 31st of March 2031. The scheme aims to promote entrepreneurship among Women, Scheduled Castes and Scheduled Tribes and aims to provide financial assistance to additional 2.5 lakh entrepreneurs in a span of five years.

The Cabinet has also cleared the extension of Aqua Line Metro Rail Corridor from Noida Sector-51 to Greater Noida Sector-04 of Noida Metro Rail Project covering approximately 8.5 kilometres and comprising five elevated stations.

PIB/CB/0716

SHUKLA MP-I 12.11.2026

VISA CUTS

Government has rationalized the visa regime by reducing the number of main visa categories from 13 to 9 and the number of sub-categories from 49 to 23. Ministry of Home Affairs said that the move is aimed at boosting foreign tourist arrivals, enhance medical value travel and foreign student arrivals. The step follows the earlier rationalisation undertaken in October last year when the main visa categories were reduced from 22 to 13 and sub-categories from 63 to 49. The Ministry said that the required filed and column for all 23 categories and sub-categories of Visas have been reduced by 65 to 70 per cent. The Ministry said that to implement all changes made in Indian Visa Regime, it is updating the IT systems and by year-end visas will be granted as per new rationalization.

SAMARTH/ANAND/0728

SHAILESH EP I 11.11.26

IMD EVE - WEATHER

The India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Andaman and Nicobar Islands and Jammu and Kashmir, Ladakh and Muzaffarabad tomorrow. The Met Department has also predicted thunderstorms accompanied with lightning over Kerala, Mahe, Tamil Nadu, Puducherry and Karaikal for tomorrow. Similar conditions are expected over Jammu and Kashmir, Ladakh and Muzaffarabad for the next two days. IMD has advised fishermen to avoid venturing into the Andaman Sea until Sunday, and also to stay away from the southeast Bay of Bengal between the 13th and 15th of this month. Meanwhile, air quality in Delhi-NCR is in the Very Poor category. According to the Central Pollution Control Board, Delhi's Air Quality Index was recorded at 314 as of 8 PM today.

<><>NITIKA/SUPARNA/2029 HRS

SHUKLA DP-I 12.11.2026

SHAH RAJNATH - MADAN MOHAN MALAVIYA

Union Home Minister Amit Shah has paid tributes to Bharat Ratna Mahamana Pandit Madan Mohan Malaviya on his death anniversary today. In a social media post, Mr Shah said that by laying the foundation of Banaras Hindu University, Pandit Madan Mohan Malaviya began a tradition in which Indian values and modern knowledge would go hand in hand. He added that Pandit Madan Mohan Malaviya's contributions to social harmony, the eradication of untouchability, the welfare of farmers, and respect for the mother tongue will always be remembered. The Home Minister also said that the life of Pandit Madan Mohan Malaviya will continue to inspire unwavering dedication to service to the nation, education, and social change.

Defence Minister Rajnath Singh also paid tributes to Pandit Madan Mohan Malaviya on the occasion. He said that Pandit Madan Mohan Malaviya regarded education as a powerful means of uplifting the nation and emphasized harmonizing Indian cultural values with modern knowledge and science. Mr Singh added that Pandit Madan Mohan Malaviya's dedication to the nation, society and education will forever inspire generations to come.

SAMARTH/0931 HRS

BISHAL : SAPNA DP-I 12.11.2026
J&K-SPOs

In Jammu and Kashmir, two Special Police Officers (SPOs) went missing last evening from the higher reaches of Dachhan in Kishtwar district prompting security forces to launch a massive joint search operation to trace them. Akashvani Jammu Correspondent reports that the missing personnel have been identified as Babi Chand (57) and Rashpal Kumar (45), both of whom were posted with the Special Operations Group (SOG) of the local police at their Kiyar village of Dachhan.

The SPOs were travelling from Kiyar camp to an Army post at Dharna-Marwah when they failed to reach their destination. Their mobile phones were initially reachable but were switched off later, raising concerns about their whereabouts. Following their disappearance, a massive search operation was launched jointly by the police and the Army's Rashtriya Rifles to locate the missing personnel.

Security teams were deployed in the surrounding areas, including difficult and mountainous forest terrain, to establish their whereabouts and ascertain the circumstances surrounding their disappearance. Kishtwar has remained a focus of security operations to eliminate the remaining terrorists present in its remote and forested areas. Successive counter-insurgency operations have resulted in the killing of several active terrorists, significantly weakening their presence in the district.

<><>N.GULSHAN RAINA/JAMMU/MAIL/1148 HRS
BISHAL DP-II 12.11.2026
DAY UNDER-19 ASIA CUP CRICKET

In Cricket, the second semi-final of men's Under-19 Asia Cup match between India and Afghanistan is **underway** in Oman. Afghanistan were ____ for ____ in ____ Overs.

Earlier, Afghanistan Under-19 won the toss and elected to bat

India has already booked their semi-final spot with a 70-run victory over the UAE.

The first semi-final is also **underway** between Pakistan and Bangladesh. Bangladesh won the toss and elected to bat first.

NEELAM/NET/1142